## 4 వ పాఠము
## యేసు క్రీస్తు ప్రభువు యొక్క మూర్తిమత్వము

**కంఠత వాక్యము:**
ఆది యందు వాక్యముండెను, వాక్యము దేవుని యొద్ద ఉండెను, వాక్యము దేవుడై యుండెను. ఆ వాక్యము శరీరధారియై, కృపాసత్య సంపూర్ణుడుగా మన మధ్య నివసించెను; తండ్రివలన కలిగిన అద్వితీయ కుమారుని మహిమ వలె మనము ఆయన మహిమను కనుగొంటిమి. ( యోహాను 1 :1,14 )

మానవ చరిత్రలో యేసు క్రీస్తు ప్రభువు కేంద్రబిందువు. ఆయన వంటి వారు మరొకరు లేరు. ఆయన గొప్ప బోధకుడు, మత నాయకుడు, ప్రవక్త, దేవుని కుమారుడు, తనకు తానే దేవుడు అని పిలువబడినాడు. ఆయనే దేవుడని ప్రకటించుకొనుట చేత చరిత్రలో క్రీస్తును గూర్చి నిరంతరము వివాదము ఉన్నది.

" అలాగైతే క్రీస్తనబడిన యేసును ఏమి చేయవలెనని వారినడిగెను " ( మత్తయి 27 : 22 ) ఈ ప్రశ్న పొంటి పిలాతు సరైన విధముగా అడిగెను. ఈ ప్రశ్నకు సమాధానమిచ్చే ముందు "యేసు ఎవరు ?" అని నీవు అర్థం చేసుకొనవలసి ఉంది. ఈ పాఠం యేసును నీకు పరిచయం చేయనుంది.

### I . యేసుక్రీస్తు మానవ రూపము దాల్చిన దేవుడు:

యేసు క్రీస్తు శరీరధారిగా ఈ లోకమునకు అరుదెంచెను. ఆయన తన దైవ లక్షణములను స్వతంత్రముగా ఉపయోగించుకొనుటను ప్రక్కన పెట్టి తనకు తానుగా మానవ రూపమును ధరించెను. ఆయన సంపూర్ణ మానవుడు. మానవునిగా ఉన్నాను ఆయనలో ఏ పాపమును లేదు. ఆయన మానవ రూపములో భూలోకమునకు వచ్చుటను " ఇంకార్నేషన్ "( అవతారము) అని అంటాము.

అ. యేసు క్రీస్తు మానవ రూపమెత్తుటకు పూర్వము ఏ విధముగా ఉండెనని ఫిలిప్పి 2 : 7 చెప్పుచున్నది ?

______________________________________________

ఆ. ఫిలిప్పి 2 : 7 ప్రకారం యేసు క్రీస్తు ఏమి చేసాడు?

______________________________________________

ఇ. యేసు క్రీస్తు సంపూర్ణ మానవుడు.

1 యేసు క్రీస్తు బాల్యము నుండి యుక్త వయసునకు సాధారణ మానవునిలా ఎదిగిన క్రమమును వివరించుము. ( లూకా 2 : 40 , 52 )

______________________________________________

2 యేసు క్రీస్తు అలసినపుడు ఏమి చేసినారు ( మార్కు 4 : 38 ) ?

______________________________________________

3 ఆహారము తీసుకోనని సందర్భములో యేసు క్రీస్తునకు ఏమైనది ( లూకా 4 : 2 )?

______________________________________________

4 ప్రయాణము చేసిన తరువాత యేసుక్రీస్తునకు ఏమనిపించింది ( యోహాను 4 : 6 )?

______________________________________________

5 యేసు క్రీస్తు వ్యాకులపడినపుడు ఏమి చేసినారు ( యోహాను 11 : 35 )?

______________________________________________

6 యేసుక్రీస్తు శిష్యులతో తనను గూర్చి ఏమని చెప్పెను ( లూకా 24 : 39 )?

---

**II యేసు క్రీస్తు దైవ మానవుడు :**
యేసు మానవ రూపము ధరించినను, ఆయన సంపూర్ణ ముగా దేవుడే. ఆయనలోని దైవ లక్షణములను పరిశీలించెదము:

అ దైవ లక్షణములు :
ఈ క్రింది ఉదహరించిన దైవ లక్షణములు పరిశీలించెదము:

| | |
|---|---|
| సర్వాధికారము | మత్తయి 28 : 18 |
| నిత్యజీవము | 1 యోహాను 1 : 1 - 2 |
| మార్పులేనివాడు | హెబ్రీ 13 : 8 |
| సర్వమునెరిగినవాడు | కొలసి 2 : 2b - 3 |
| పాపరహితుడు | 2 కొరింథీ 5 : 21 |
| పరిశుద్ధుడు | అపో. కా 3 : 14 - 15 |
| సత్యమై ఉన్నవాడు | యోహాను 14 : 6 |

భూలోక పరిచర్యలో యేసుక్రీస్తు తన సర్వాధికారమును ఈ క్రింది విధముగా నిరూపించెను:

1 మత్తయి 8 : 23 - 27 ______________________ పై అధికారము

2 లూకా 4 : 40 ______________________ పై అధికారము

3 లూకా 4 : 33 ______________________ పై అధికారము

4 యోహాను 11 : 43 - 44 ______________________ పై అధికారము

యేసు క్రీస్తు, పైన ఉదాహరించినవాటి పైననే కాక అదనంగా దేనిపైన తన అధికారము నిరూపించెను ( మార్కు 2 : 3 - 12 ) ? 10 వ వచనము చూడుము.

---

పాపములు క్షమించు అధికారం ఎవరికీ (మతమే ) కలదు ( మార్కు 2 : 7 )?

---

పాపములు క్షమించు అధికారం దేవునికి మాత్రమే కలదు. అయితే పాపములు క్షమించు అధికారం యేసుక్రీస్తునకు కలదు. అందునుబట్టి క్రీస్తు ఎవరని బోధపడుచున్నది ?

---

ఆ దైవ నామములు :

1 మత్తయి 1 : 23 ______________________ (దేవుని తోడు )

2 ఫిలిప్పి 2 : 10 - 11 ______________________ ( సర్వాధికారి )

3 యోహాను 8 :58 ______________________ (దేవుని కొరకు ప్రత్యేకించిన నామము (నిర్గమ 3 : 14 )

ఇ. దైవత్వము యొక్క ప్రకటన :
1 కొలస్సి 2 : 9

---

2 హెబ్రీ 1 : 1 - 3 ఎ

---

3 యోహాను 1 : 1 , 14

---

4 తీతు 2 : 13

---

**III పరిపాలించుటకు రానైయున్న రారాజ :**

యేసు క్రీస్తు గతించిన కాలమునకు చెందిన వాడు మాత్రమే కాదు. ఆయన రాజులకు రాజ గాను ప్రభువులకు ప్రభువు గాను నియమించబడినవాడు. ఆయన ఈ లోకమును పరిపాలించుటకు త్వరలో రానైయున్నాడు.

అ. దానియేలు 7 : 14 ప్రకారం క్రీస్తు ప్రభువునకు ఏమేమి ఇవ్వబడెను ?
1 ____________________

2 ____________________

3 ____________________

ఆ. మత్తయి 25 : 31 - 32 లో యేసు క్రీస్తు తన శిష్యులకు ఏమని చెప్పెను ?

---

ఇ. పునరుత్థానం అయిన 40 దినముల తరువాత క్రీస్తు ఆరోహణమయ్యే సమయములో అపొస్తలులకు ఆయన ఏమి చెప్పెను ( అపో. కా 1 : 11 ) ?

---

ఈ. యేసు క్రీస్తు 2 వ రాకడను గూర్చి వివరించుము ( 2 థెస్స 1 : 7b - 10 )

---

V పాఠ్యఅంశము యొక్క అన్వయము:

అ. పాఠ్య భాగం చదివిన తరువాత యేసు క్రీస్తు 2 రాకడ కొరకు ఏ విధముగా నీవు సిద్ధపడవలెను ( 2 పేతురు 3 : 14 )? ____________________

---

---

ఆ. యేసు క్రీస్తు దేవుడని ధ్రువీకరించుటకు నీవు ఏమి చేయగలవు ( ప్రకటన 5 : 11 - 14 )?

---

---